

2లో

## జగనన్న సురక్ష పథకానికి విశేష స్పందన

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 13 శుక్రవారం సంపుటి : 27 సంచిక : 225

# లాభార్జనే లక్ష్యంగా మంత్రి కొట్టు

## ఆయన చర్యలన్నీ వివాదాస్పదమే

**అగ్ని న్యూస్,అమరావతి**



రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ,ఆ పదవికి వన్నె తెస్తున్నారు. దేవాదాయశాఖ మంత్రి గా ఆయన ఆదాయాలపైనే దృష్టి సారిస్తున్నారు. కోట్ల రూపాయలను భక్తుల ముక్కు పిండి వసూలు చేస్తున్నారని బాగా పేరు వచ్చింది.మొన్నటికి మొన్న శ్రీశైలంలో సత్రాల ఆదాయాలపైనే కన్నేశాడు. సత్రం సముదాయాల యాజమాన్యం అడ్డం తిరగడం, రాష్ట్ర స్థాయిలో వివాదాస్పదం కావడంతో శ్రీశైలం విషయాన్ని ప్రస్తుతానికి పక్కన పెట్టారు. ఆ తర్వాత అన్నవరం దేవాలయం లో వ్రతాలు నిర్వహించే పూజారులకు టెండర్లు పిలిచి,వ్రతాలను వ్యాపారం చేయాలని ప్లాన్ చేశారు. బ్రాహ్మణ సంఘాలు అడ్డం తిరగడం.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో కామెంట్స్ చేయడం తో అది రాష్ట్ర స్థాయి లో వివాదాస్పదమైంది.దీనితోఈ విషయాన్ని వెనక్కు తీసుకున్నారు. ఇక తాజాగా విజయవాడ దుర్గమ్మ దేవాలయం లో దసరా నవరాత్రులలో టికెట్ రు.500 గా ప్రకటించారు.మరి ఇది ఎలాంటి తూఫాన్ రేపుతోంది అనేది వేచిచూడాలి. మొత్తం మీద కొట్టు సత్యనారాయణ.. ఇంటి పేరును సార్ధకం చేసుకుంటున్నారని జనం చెవులు కొరుక్కుంటున్నారు. దేవాదాయశాఖ శాఖను ఆదాయం తెచ్చే శాఖ గా పేరు తెచ్చిన ఘనత కొట్టు సత్యనారాయణ కే దక్కింది.మరి సిఎం జగన్ మోహన్‌రెడ్డి కనుసన్నల్లోనే ఈ తతంగం జరుగుతుందా లేదా కొట్టు చిలక్కొట్టుడు వ్యవహారమా అనేది తేలాల్సి ఉంది.

## జనం ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష

**- ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి**





అగ్ని న్యూస్, మార్కాపురం: జనం ఆరోగ్యంగా ఉండాలని, వైద్యం అందక ఎవరు ఇబ్బందులు పడకూడదనే మహోన్నత ఆశయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు అని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం మార్కాపురం మండలంలోని జమ్మనపల్లి కోల భీములపాడు,కె.కొత్తపల్లి, గ్రామలలో ఎంపీడీవో తోట చందన ఆధ్వర్యంలో జగనన్న సురక్షకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో జగనన్న ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాడని అన్నారు.

2లో

## పేద ప్రజల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష

**- అన్ని రకాల అనారోగ్యాలకు ఉచిత వైద్య సేవలు, ఉచితంగా మందులు**

**- గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు**

2లో





అగ్ని న్యూస్, కంభం:పేద ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. గురువారం కంభం మండలం జంగంగుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ పేద ప్రజలు అరోగ్యంగా ఉండాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టిందన్నారు.ప్రతి పేద,మధ్య తరగతి ప్రజలకు ఎంతో

2లో

## జగనన్న సురక్ష పథకానికి విశేష స్పందన

అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి నాలుగవ సచివాలయం పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. జగనన్న సురక్ష పథకంలో పాల్గొన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ జగనన్న సురక్ష పథకం ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలని, ఆరోగ్యం కాపాడుకునే బాధ్యత మీదేనని ఎమ్మెల్యే కేపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళ నాయకురాలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సచివాలయం సిబ్బంది, ఆరోగ్యశాఖ,నగరపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశవర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జనం ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష

కార్యక్రమంలో డియల్డీఓ సాయి కుమార్,గ్రామ సర్పంచ్ దండా వెంకటేశ్వర్ రెడ్డి, వైద్యాధికారులు రోహిత్ నాయక్, హరీష్ రావు, డేవిడ్, ప్రసన్న రాణి, ఎంపీడీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రయోజనం చేకూరుతుందన్నారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరం అనారోగ్యాలకు గురైన వారికి ఉచిత వైద్య సేవలు, ఉచితంగా మందులు అందచేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నా కోరారు. ముందుగా పలువురు వైసీపీ నాయకులు, వైద్య సిబ్బంది ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ నాయకులు, వైద్యులు, వైద్య సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు తర్లుపాడు విద్యార్థులు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలకేంద్రం తర్లుపాడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు అండర్ 17 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తుంబేటి సంజీవ, కె ఆదిభద్రి లు రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో ప్రకాశం జిల్లా తరపున పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ తెలిపారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులను గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో అభినందించారు.



## గజ్జలకొండ లో దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని గజ్జలకొండ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరీ పీఠం ఉంది. ఈ పీఠం లో అమ్మవారికి నిత్యం పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. నిత్యం కుంకుమార్చన చేస్తారు. ప్రతి గురువారం, ఆదివారం అమ్మవారి వద్దకు భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. పీఠం నిర్వాహకులు, శిరసనగండ్ల చంద్రశేఖర శర్మ భక్తులకు జ్యోతిష్యం చెప్పడం ఇక్కడ విశేషం. గతంలో వీరి తండ్రి కీ.శే. విశ్వనాథ శర్మ జ్యోతిష్యం చెప్పేవారు. ఆయన తదనంతరం వారసత్వంగా ఆయన రెండవ కుమారుడు చంద్రశేఖర శర్మ జ్యోతిష్యం చెపుతున్నారు. ప్రకాశం జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి, తెలంగాణా రాష్ట్రం నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. గతంలో ఇక్కడ జ్యోతిష్యం చెప్పించుకునేందుకు మోహన్ బాబు వంటి సినీ ప్రముఖులు కూడా వచ్చారు. ఇలా గజ్జలకొండ లోని శ్రీ రాజరాజేశ్వరీ శక్తి పీఠం ప్రసిద్ధి చెందింది. సాధారణంగా వాడుక భాషలో ప్రశ్న చెప్పించుకునేందుకు జనం ఇక్కడికి వస్తుంటారు. ఇక ఈనెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ పీఠం లో దసరా ఉత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేస్తారు. మార్కాపురం నుంచి గజ్జలకొండ 18 కి.మీ దూరం లో వుంటుంది. గజ్జలకొండ వెళ్ళాలంటే ఆటోల్లో వెళ్ళాల్సిందే.










అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# నేడు ప్రజా బ్యాలెట్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం : యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయం ముందు నేడు సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో కరెంట్ బిల్లులతో జనానికి షాక్,గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీల భారం మోపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతున్నారన్నారు. సర్దుబాటు చార్జీల విధానము రద్దు చేయాలన్నారు. ట్రూఅప్ సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపి వేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్ ఇస్తున్నాయన్నారు. ప్రజల కళ్ళుకప్పి గత పది సంవత్సరాలు నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టిన మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6వేల కోట్లు రూపాయలు భారం వేశారని ఆయన మండిపడ్డారు. గత నాలుగేళ్లలో 25వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన భారం మోపారన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీ హెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, నక్కా తిరుపతయ్య, ఆవుల యోగయ్య పాల్గొన్నారు.

## ఆర్జీఎం ఐటిఐ లో కాన్వగేషన్




అగ్ని న్యూస్,మార్కాపురం: ఆర్జీఎం ఐటిఐ కాలేజీ లో పాస్ అయిన విద్యార్థులకు గురువారం కాన్వగేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ప్రిన్సిపాల్ బాబురావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన తాడివారి పల్లి గ్రామ సర్పంచ్ జెజె రత్నం, పలువులు పాస్ అయిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు అందజేసారు. సర్పంచ్ మాట్లాడుతూ ఐటిఐ పాస్ అయిన విద్యార్థులకు భవిష్యత్తు బాగుంటుందని వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లితండ్రులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా - పలువురికి గాయాలు



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని ఎల్లుపల్లె గ్రామ సమీపము లో వ్యవసాయ కూలీలను తీసుకు వెళుతున్న ఆటో బోల్తా పడి ముగ్గురికి బలమైన గాయాలు కాగా 10 మందికి స్వల్ప గాయాలయ్యాయిగురువారం జరిగిన ఈ ఘటనలో గాయపడిన వారిని గిద్దలూరు లోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. గాయపడిన వారంతా మహిళలే. ప్రమాదానికి గురైన ప్యాసింజర్ ఆటోలో 20 మంది కూలీలు ఉన్నట్లు సమాచారం.

## కర్రోలలో గడప గడప కు విజయవంతం



### - కార్యకర్తలకు కృతజ్ఞతలు చెప్పిన జడ్పిటిసి

అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని కర్రోల గ్రామం లో బుధవారం నిర్వహించిన "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ను విజయవంతము చేసిన ప్రతి ఒక్కరికి జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, సర్పంచ్ బులుసు పాటి లుదియ నాగరాజు , వైసిపి మండల నాయకులు చిమట.వెంగయ్య లువైసిపి శ్రేణులకు, నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా చలమారెడ్డి మాట్లాడుతూ మంత్రి సురేష్ కు కర్రోల గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు అడుగడుగునా హర్షధ్వానాలతో స్వాగతంపలికారని, మహిళా మణులు సైతం పెద్ద సంఖ్యలోతరలివచ్చారని, ఆయా సమస్యలను మంత్రి విని అక్కడికక్కడే పరిష్కరించడం విశేషం అని పేర్కొన్నారు. మంత్రి సురేష్ గడప గడప కార్యక్రమంలో మహిళలు అర్ధరాత్రి దాగా సమయం కేటాయించడం, మంత్రి పై అమితమైన ప్రేమ, గౌరవం, నమ్మకం అని చలమారెడ్డి అన్నారు.కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన సర్పంచ్ బులుసుపాటి లుదియ నాగరాజు , వైసిపి మండలనాయకులు చిమట.వెంగయ్య వైసిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ట్రాన్స్ఫార్మర్ ల కొరతతో అంధకారం



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణం లోని కొంగలవీడు వెళ్లే ప్రాంతంలో బుధవారం సాయంత్రం 6గంటలకు ట్రాన్స్ఫార్మర్ కాలి పోయి కరెంటు నిలిచి పోయింది. గిద్దలూరు లో ట్రాన్స్ఫార్మర్ ల కొరత తో మార్కాపురం నుండి తేవాల్సి ఉంది. గిద్దలూరు పట్టణంలో ఎఈ లేనందున ఎడిఈ పర్యవేక్షణలో విద్యుత్ సరఫరా, మరమ్మతులు ఆధారపడి ఉంటాయి అయితే ఎడిఈ నివాసం నర్సరావుపేట కావడం గమనార్హం. నరసరావుపేట నుండి రాకపోకలు జరుపుతూ సమస్యలు తీర్చడానికి ఆయనకు సమయం సరిపోవడం లేదని విద్యుత్ వినియోగదారుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎడిఈ సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని భాధితులు వేడుకుంటున్నారు.

## ఇంటింటికి వైద్య సేవలు



అగ్ని న్యూస్, పెద్దారవీడు:రాష్ట్రంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలను గుర్తించి పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు అని సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని గోబ్బురు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం శిబిరం నిర్వహించారు.రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా స్పెషలిస్ట్ వైద్యుల సేవలను ప్రజలకు అందించారు.ఈ క్యాంపులో 14 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంచారు.ఐదు దశల్లో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్ తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోకి ప్రవేశించిన సాగర్ జలాలు

- త్రాగు నీటి అవసరాలకే
- నీటి చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం : ఎట్టకేలకు సాగర్ జలాలు గురువారం ప్రకాశం జిల్లాలో అడుగిడాయి. జిల్లా ప్రజల త్రాగు నీటి అవసరాలను తీర్చలనే లక్ష్యంతో సాగర్ నుండి నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా సరిహద్దు 185/3 మైలు నుండి దాదాపు 2646 క్యూసెక్కుల నీరు జిల్లాలోకి వస్తున్నట్లు ఎన్ ఎస్ పి డిఇ పూర్ణ చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నెలకొన్న తాగు నీటి ఏద్దడి తీర్చేందుకు జిల్లా పరిధిలో గల ఎస్ ఎస్ ఎన్ ట్యాంక్ లను పూర్తి స్థాయిలో నింపేందుకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.ఒంగోలుకు పూర్తి స్థాయిలో నీటి సరఫరా అయ్యేవిధంగా ఎక్కడ నీటి చౌర్యానికి పాల్పడకుండా త్రిపురాంతకం మండల పరిధిలో గల మేజర్ల వద్ద ఎన్ ఎస్ పి సిబ్బందితో నిరంతరం పటిష్ట నిఘాను ఏర్పాటు చేశామన్నారు.ప్రజలు,రైతులు సహకరించాలని సూచించారు.ఎవరైనా ఎక్కడైన నీటి చౌర్యానికి పాల్పడి నట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



## జిల్లా పోలీస్ శాఖకు చీతా జాగిలం

అగ్ని న్యూస్, ఒంగోలు: మంగళగిరి ఆరవ బెటాలియన్ ఇంటిలిజెంట్ సెక్యూరిటీ వింగ్లో కేనైన్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న లాబ్రాడర్ రి ట్రైవర్ జాతికి చెందిన చీతా జాగిలంను ఎస్పీ మల్లికా గార్గ్ పరిశీలించారు. దీనికి సంబంధించి ఎనిమిది నెలల ప్రత్యేక శిక్షణ అనంతరం దీన్ని ప్రకాశం జిల్లాకు కేటాయించారు. చీతా జాగిలం ప్రముఖుల పర్యటనసమయంలో, అలాగే శాంతి భద్రతల పరిరక్షణకై ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఎస్పీ మల్లికా గార్గ్ తెలియజేశారు.

## బాబు అక్రమ అరెస్టు పై ఇంటింటి ప్రచారం



అగ్ని న్యూస్, పొదిలి:పొదిలి పట్టణంలోని 3వ వార్డు పడమటిపాలెంలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మార్కాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాలతో పొదిలి మాజీ జెడ్పిటిసి సభ్యులు కాటూరి వెంకటనారాయణ బాబు ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్ షేక్ ఖాదర్బాషా అలియాస్ బుజ్జి నాయకత్వంలో ఇంటింటికి బాబు కరపత్రాలను అందజేశారు.రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రజలను వివరిస్తూ ఈ సైకో ప్రభుత్వాన్ని బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీల అధ్యక్షులు షేక్ రసూల్, మహమ్మద్ అధికార ప్రతినిధి షేక్ యాసిన్, పొదిలి మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఆరిక రాము, యూత్ నాయకులు ముల్లా అబ్బాస్,కాలేషా, మాబు,పచ్చా,మాజీత్, రబ్బానీ, గౌస్,మహిళలు, ముస్లిం యూత్ పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ

### - ఇంటింటికి ప్రచారంలో కందుల



అగ్ని న్యూస్, తర్లుపాడు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని తాడివారిపల్లి గ్రామం లో గురువారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి గ్రామంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలు ఎప్పుడు ఇంత దుర్మార్గపు పాలనచూడలేదని పోలీసు వ్యవస్థను,ఇతర వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, చంద్రబాబు నాయుడుని తప్పుడు కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేసి పైచాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు.వైసిపి నాయకులను ప్రశ్నించే సామాన్య ప్రజలను సైతం బెదిరించి తప్పుడు కేసులు బనాయించి వైసిపి నాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సంక్షేమం అభివృద్ధి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఇచ్చామని ప్రజలందరికీ ఇప్పుడు అర్థమైందని అన్నారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసిపి నీ ఇంటికి పంపడం ఖాయమని తెలుగుదేశం ప్రభుత్వం రావడం తథ్యమని తెలిపారు.ఈసందర్భంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయుచూ బాబుఅక్రమ అరెస్టు గురించి వివరిస్తూ వారి నుండి 9261292612 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారుఈ కార్యక్రమం లో తర్లుపాడు మండల తెలుగుదేశం నాయకులు ఉడుముల చిన్నపరెడ్డి, కంచర్ల కాశయ్యజాన్,గోపినాద్, లక్ష్మయ్య, కాళంగి శ్రీనివాస్, తాడివారిపల్లి గ్రామ తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


పంతులు మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511








సుధాకర్ & నిరంజన్ ఆధ్వర్యంలో
☎ 9705508500,9966297266
MICE కోచింగ్ సెంటర్
TET+DSC క్లాసులు ప్రారంభమైనవి
స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీచే బోధించబడుతున్న ఏకైక సంస్థ

TET-I 2022 అద్భుత ఫలితాలు

మా ప్రత్యేకతలు
ఉదయ్‌శాట్ విజన్ దగ్గర, నెహ్రూబజార్, మార్కాపురం 9705508500,9966297266


ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో